


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, ఆగస్టు 18 2023 పేజీలు


## వీధి దీపాల నిర్వహణ

# పకడ్బందీగా జరగాలి

**-జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**-బల్దియా ఎలక్ట్రిక్ ఇంజనీర్లు, ఈఈఎస్ ఎల్ అధికారులు, ఎలక్ట్రిక్ హెల్పర్లతో సమీక్ష..**

**-1800180 3580 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేసిన 48 గంటల్లో పరిష్కరణ**



**జిడబ్ల్యూఎంసీ, ఆగస్ట్ 17, మనం న్యూస్ :** వరంగల్ మహా నగర పరిదిలో వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ ల నిర్వహణ పక్కడ్బందీగా జరగాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. గురువారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో బల్దియా ఎలక్ట్రిక్ ఇంజనీర్లు, ఈఈఎస్-ఎల్ (ఎనర్జీ ఎఫీసియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్) అధికారులు, ఎలక్ట్రిక్ హెల్పర్లతో వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ ల నిర్వహణపై సమీక్షించి సమర్ధవంతంగా చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహా నగర పరిధిలో 84,899 వీధి దీపాలు ఈఈఎస్ఎల్ చే నిర్వహించడం జరుగుతున్నాయని, కాలనీలు ముఖ్యంగా విలీన గ్రామాల్లో ప్రతి వీధి దీపం వేలిగేలా చూడాల్సిన బాధ్యత ఈఈఎస్-ఎల్ పై ఉందని, తగినంత స్పేర్ పార్ట్స్ అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని అన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రేటర్ పరిధిలోని అన్ని విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఈఈఎస్ఎల్ అధికారులను సూచించారు.

వీధి దీపాలకు సంబంధించిన సమస్యలు 1800 180 3580 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేసిన 48 గంటల్లో ఈఈఎస్ఎల్ వారిచే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆన్ అండ్ ఆఫ్ టైమర్లు, సర్వర్ డౌన్, సిసిఎంఎస్ బాక్స్ లలో సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ మరమ్మత్తులు చేయాలని, మ్యాన్ పవర్ పెంచి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు త్వరితంగా పరిష్కరించాలని, వాటి నిర్వహణ సక్రమంగా జరిగేలా బల్దియా ఎలక్ట్రికల్

-మిగతా 2లో

## ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**-మద్యం దుకాణాల కోసం జరుగుతున్న దరఖాస్తు ప్రక్రియ పరిశీలన**

**-ఏర్పాట్ల పైన అధికారులకు పలు ఆదేశాలను**

**దరఖాస్తులకు నేడే చివరి తేదీ : కలెక్టర్ పి ప్రావీణ్య**





**వరంగల్, ఆగస్టు 17, మనం ప్రతినిధి :** మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు నేడు శుక్రవారం చివరి తేదీ అని కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. గురువారం ఎక్సైజ్ కార్యాలయాన్ని కలెక్టర్ పి ప్రావీణ్య సందర్శించి మద్యం దుకాణాల కోసం జరుగుతున్న దరఖాస్తు ప్రక్రియ ను పరిశీలించి ఏర్పాట్ల పైన అధికారులకు పలు ఆదేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే వారికి హెల్ప్ డెస్క్ వారు ప్రాపర్ గా గైడ్ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే విధానంలో వాళ్లకు ఏమైనా డౌట్స్ ఉంటే అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. అలాగే వారికి కావాలిసిన కనీస మౌలిక వసతులను కల్పించాలన్నారు. సరిపడా కుర్చీలు, త్రాగు నీరు, మెడికల్ టీం, ముందుస్తు జాగ్రత్త లలో భాగంగా అంబులెన్సు ను పెట్టుకోవాలని, పోలీస్ ప్రొటెక్షన్ కూడా ఉండాలన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ పరిధిలో గల వర్ధన్నపేట, నర్సంపేట, పరకాల స్టేషన్ లకి సంబందించి

3 కౌంటర్ లని ఏర్పాటు చేయగా అందులో రిజిస్టర్ ల నిర్వహణ విధానాన్ని కలెక్టర్ పరిశీలించి మద్యం దుకాణాల కేటాయింపు కు సంబందించిన ప్రతి ప్రక్రియ పారదర్శకంగా జరగాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారితో కూడా కలెక్టర్ మాట్లాడి ఏర్పాట్ల పైన వారి ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం 63 దుకాణాలకి గాను ఇప్పటివరకు 762 దరఖాస్తులు వచ్చాయాని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కలెక్టర్ కి వివరించారు.

## కిట్స్ వరంగల్ 2023-24 విద్యాసంవత్సరానికి స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్

**-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి**





**హసన్‌పర్తి, ఆగస్టు 17, మనం న్యూస్ :** కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ఆధ్వర్యంలో 2023-24 విద్యాసంవత్సరానికి బిటెక్ లో నూతనంగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని 4 వేదికలలో ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్ లలో స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (ఎస్ఓపి) ని గురువారం విజయవంతంగా నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు కోశాధికారి పి నారాయణ రెడ్డి, ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ మా అధ్యాపకులు సేవకు అంకితమై, విద్యార్థులకు మెంటర్‌షిప్ విషయంలో వారి తల్లిదండ్రుల మాదిరిగా అండగా ఉండి భాధ్యత గా నిలబడుతారు. స్వయంప్రతిపత్తి యొక్క ప్రయోజనం ఏమిటంటే, మేము పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో ప్రవేశపెట్టిన పరిశ్రమ సంబంధిత ప్రోగ్రామ్‌లు, అత్యాధునిక సాంకేతికతలలో నైపుణ్యాలతో పరిశ్రమ లకు వుపయోగ పడే విధంగా, హై సిటిసి ఉద్యోగ సముపార్జన సులభతరం అయే శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలోని ఇండియా స్కిల్ రిపోర్ట్ 2023 ప్రకారం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో పది శాతం మంది విద్యార్థులు మాత్రమే మంచి కోడింగ్ నైపుణ్యాలను కలిగి ఉన్నారు. కాబట్టి, మా ఇన్‌స్టిట్యూట్‌లో మేము విమర్శనాత్మక ఆలోచన, స్వీయ ప్రేరణ, సమస్య పరిష్కార నైపుణ్యాలు, కోడింగ్ సామర్థ్యాలు/ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మక నైపుణ్యాలు, వృత్తిపరమైన నైతికతలను పెంపొందించుతకు తగు కార్యాచరణతో ప్రణాళిక బద్ధమైన నైపుణ్య శిక్షణ కొనసాగిస్తూ వున్నాం. ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ల లక్ష్యం ఇంజనీరింగ్ పరిజ్ఞానం, నైపుణ్యం, నాణ్యతలను (కెఎస్ క్యు)

-మిగతా 2లో

## ఏఎన్ఎం లను వెంటనే పర్మనెంట్ చేయాలి

**-శనిగరపు రాజు జిల్లా అధ్యక్షులు బీఎస్పీ**



**హన్మకొండ టౌన్, ఆగస్టు 17, మనం న్యూస్ :** హన్మకొండ ఏకశిలా పార్క్ దగ్గర ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలని వారు చేస్తున్న సమ్మె లొ పాల్గొని వారికి మద్దత్తు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ హనంకొండ జిల్లా ఇంచార్జి బొల్లంపల్లి సారయ్య, హనంకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు, జిల్లా మహిళా కన్వీనర్ హన్మంకొండ సుజాత, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజుల మణి, జిల్లా కోశాధికారి పసుపునాటి నితీష్, వరంగల్ వెస్ట్ ఇంచార్జి ఎండి మీనాజ్, వరంగల్ వెస్ట్ ప్రెసిడెంట్ బొట్ల నితిన్ కుమార్, పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ పసుల వినయ్ అంబేద్కర్ పాల్గొనడం జరిగింది.


## తండాలకు బీటీ రోడ్లు నిర్మించాలి

**-సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్ నాయక్**



**నర్మెట్ట, ఆగస్టు 17, మనం న్యూస్ :** నర్మెట్ట మండలంలోని గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని సరే అన్న రోడ్ల సౌకర్యం లేక గిరిజనులు తంటాలు పడుతున్నారని ఆపదలో 108 వాహనం వచ్చే పరిస్థితులు లేవని తక్షణం బీటీ రోడ్లు సౌకర్యం కల్పించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు ధారావతు రమేష్ ఆధ్వర్యంలో ధారావత్ తండా, బిక్య తండాలో సేవాలాల్ నూతన కమిటీలను గురువారం ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో తండలలో మౌలిక వసతుల కల్పన కొరబడిందని అన్నారు. ధరావత్ తండా అధ్యక్షుడిగా బానోతు రమేష్, ఉపాధ్యక్షుడు బిలియా, సంతోష్, ప్రధాన కార్యదర్శిగా అనిల్, కార్యదర్శి గా జయరాం, కోశాధికారిగా కిషన్ ఎన్నికైనారు. కార్యక్రమంలో మండల సేవాలాల్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు

## పాము కాటుతో వ్యక్తి మృతి



**నర్మెట్ట, ఆగస్టు 17, మనం న్యూస్ :** పాము కాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వెల్దండలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు దివ్యాంగుడైన కాసర్ల కరుణాకర్ (26) రాత్రి మంచం పై ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆసౌకర్యం కలగడంతో నేలపై దుప్పటి పరుచుకొని నిదురించగా కొద్దిసేపటికి ఏదో కుట్టినట్టుగా అనిపించడంతో పాటు దాహం వేయడంతో ఇంట్లో నిద్రిస్తున్న తల్లిని భార్యను లేపి విషయం చెప్పగా వారు నేలపై బట్టలు తొలగించి చూడగా కట్లపాము కనిపించడంతో చంపివేసి కరుణాకర్ ను హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దివ్యాంగుడైన కరుణాకర్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నందున ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వీధి దీపాల నిర్వహణ

**మొదటి పేజీ తరువాయి....** ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. బల్దియా విద్యుత్ హెల్పర్లకు అవసరమగు విద్యుత్ సామగ్రి కేబుల్, టేప్ లు అందించాలని అన్నారు. ఈ సమీక్షలో బల్దియా ఈఈ సంజయ్ కుమార్, ఈఈఎస్ఎల్ జిల్లా అధికారి రమేష్, ఏఈ లు సంతోష్, సరిత, నరేష్, ఈఈఎస్ఎల్ ప్రతినిధులు బాలాజీ, సుధీర్, రాజేష్, వెంకటేష్, ఎలక్ట్రిక్ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలం

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం**



**నర్మెట్ట, ఆగస్టు 17, మనం న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నర్మెట్ట కు చేరుకోవడంతో స్థానిక చౌరస్తాలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ యాత్రలలో వచ్చిన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21 న జిల్లా కలక్టర్ కార్యయలయాల ముందు ధర్నాలు, రాస్తారోకోలు చేపడతాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి విద్యా రంగ సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ సందర్భంగా ధర్మబిక్షం మాట్లాడుతూ పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి, పాఠశాల, కళాశాల విద్యార్థులకు యునిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, గురుకులాలు, హాస్టల్స్, కెజిబివిల విద్యార్థులకు నోట్ పుస్తకాలు తక్షణమే అందించాలి, పెండింగ్ మధ్యాహ్న భోజనం బిల్లులు విడుదల చేయాలి, మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి, మన ఉరు-మన బస్తీ-మనబడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలి, ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు జరపాలి, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీల బిల్లులు విడుదలచేయాలి, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి, అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కెజిబివిలు, కళాశాల వసతిగృహాలు, హస్టల్స్ కు స్వంత భవనాలు నిర్మించాలి, జిల్లాలోని ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులు భర్తీ చేసి ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి, ప్రతి విద్యాసంస్థలో టాయిలెట్స్ నిర్మించి స్కావెంజర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, జిల్లా నాయకులు పోదాల లవ కుమార్, యాకన్న, రంజిత్, సందీప్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ 2023-24 విద్యాసంవత్సరానికి...

**మొదటి పేజీ తరువాయి...** అందించడం. మా ఇన్స్టిట్యూట్లో మంచి ఇంజనీర్ను తయారు చేయడానికి మేము ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీలో మంచి జ్ఞానాన్ని అందిస్తున్నాము. అంతే కాకుండా సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం, కస్టమర్ అవసరాలు మరియు మార్కెట్ పోకడలపై అవగాహన, వ్యక్తిగా, బృంద సభ్యునిగా పని చేసే సామర్థ్యం. డాక్యుమెంటేషన్ సామర్థ్యం, ప్రణాళిక, ప్రభావవంతంగా కమ్యూనికేట్ చేయడం, వినూత్న ఆలోచనలకు అనుగుణంగా నూతన ఇంజనీరింగ్ డొమైన్స్ వరుసగా ఏఐ, ఐఓటి, సైబర్ సెక్యూరిటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, క్లౌడ్, బ్లాక్ చైన్, సమాజహిత స్కిల్స్ పెంపొందించే విధంగా నేర్పిస్తం. ఈ పారామితులను సాధించడానికి మేము "ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (ఐ స్క్వేర్ అర్ఈ-ఐ2ఆర్ఈ) సంస్కృతిని ప్రత్యేకమైన చొరవను పరిచయం చేసాము. దీని ద్వారా అధ్యాపకులందరూ ఇప్పుడు తమ కోర్సు బోధనలో ఐ స్క్వేర్ అర్ ఈని అనుసంధానిస్తున్నాము. ఏఐసిటిఈ న్యూఢిల్లీ ప్రకారం, మేము మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం లైఫ్ స్కిల్స్పై ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ను పది రోజుల పాటు నిర్వహిస్తున్నాము. మేము ప్రాథమిక డిగ్రీతో పాటు అదనపు అభ్యాస/మైనర్ డ్యూయల్ డిగ్రీ ఎంపికను కూడా గత రెండు సంవత్స రాలు గా ప్రవేశపెట్టాము మీలో లక్ష్యాన్ని సాధించాలనే కసి ఉండాలి, "ప్రేమిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని క్రమ శిక్షణ తో గడపండి, మీ తల్లిదండ్రులకి దేశానికి భరోసా ఇచ్చే ఆస్తిగా మారండి" అని ప్రిన్సిపాల్ ముగించారు.

డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి రాజగోపాల్ ప్రకారం బిటెక్ ప్రయోజనం కోసం అన్ని విభాగాల ఫ్యాకల్టీ, అత్యాధునిక ప్రయోగశాలలు, తరగతి గదులను పరిచయం చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. మొదటి సంవత్సరం విద్యార్థులు. మా ఇన్స్టిట్యూట్ గత 6 సంవత్సరాల నుండి ఏఐసిటిఈ-సిఐఐ గోల్డ్ కేటగిరీ ఇన్స్టిట్యూట్ గా గుర్తించారు. మేము పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్లుగా మారడానికి, వారి కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, ఇన్నోవేటివ్ థింకింగ్, టెక్నికల్ నాలెడ్జ్, మేనేజిరియల్ని మెరుగుపరచడానికి సరికొత్త సాంకేతిక డొమైన్లపై శిక్షణ, వర్క్షాప్లు/ సెమినార్లను నిర్వహిస్తున్నాము. యోగ్యత, ఇంటరాక్టివ్ సామర్థ్యాలు మరియు బలమైన హెచ్ఆర్ బేస్, మా మేనేజ్మెంట్ ఇండోర్ స్టేడియం, అబ్బాయిలు, బాలికల కోసం జిమ్నాసియం, 25 ఎకరాల ప్లే ఫీల్డ్లు, షటిల్ బ్యాడ్మింటన్ వంటి తాజా గేమ్లు, క్రీడా సౌకర్యాలను అందించింది.

సిఎస్ఈ, సిఎస్ఎన్, సిఎస్ఎం (ఏఐ అండ్ ఎంఎల్), సిఎస్ఓ (ఐఓటి), ఈసిఈ, ఈసిఐ, మెకానికల్, సివిల్, ఈఈఈ, ఐటి వంటి వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన డిపార్ట్మెంట్ హెడ్లందరూ ప్రయోగశాలలపై ప్రదర్శనను అందించారు విద్యార్థులకు అవసరమైన సామగ్రి పరికరాలు అందించారు. అన్ని విభాగాలు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్బిఎ) న్యూఢిల్లీ ద్వారా గుర్తింపు పొందాయి అని సగర్వంగా తెలిపి ముగించారు. వివిధ విభాగాల హెచ్డిలు, డీన్లు, రిజిస్ట్రార్ ప్రొ ఎం కోమల్ రెడ్డి, కోఆర్డినేటర్లు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డా డి ప్రభాకరా చారి, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె శివశంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, డీన్ పీ అండ్ ఈ ప్రొఫెసర్ ఎల్ సుధీర్రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొ పి కామాక్షి, డీన్ ఎస్ఏ ప్రొఫెసర్ వి శంకర్, అసోసియేట్ డీన్ ఎం నర్సింహారావు, అధ్యాపక ఇన్ఛార్జులు డా పి ప్రభాకర్ రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు విజయవంతం చేశారు.

# ఫుడ్ పాయిజన్తో వ్యక్తి మృతి

**నల్లబెల్లి, ఆగస్టు 17, మనం న్యూస్ :** నల్లబెల్లి మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన అజ్మీర రాజు (38) ఫుడ్ పాయిజనింగ్ తో ఈ రోజు మృతి చెందడం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రెలకుంట గ్రామానికి చెందిన రైతు అజ్మీర రాజు సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వచ్చి అన్నం తిని వాంతులు విరోచనాలతో మొదలై స్పృహ కోల్పోగా వెంటనే ఇంటి పక్కనున్న వాంకుడోతు రాజు 108 కి కాల్ చేసి



ఎంజిఎం తరలించగా చికిత్స పొందుతూ రాజు గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఫుడ్ పాయిజన్ వల్లనే రాజు మృతి చెందాడని ఎంజిఎం వైద్యులు నిర్ధారించడం జరిగింది. రాజు భార్య సునీత పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసి అందజేత




**కాటారం, ఆగస్టు 17, మనం న్యూస్ :** కాటారం మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన బుర్రి సదవలి అనే వ్యక్తి గుండె సర్జరీకి సంబంధించి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబును సంప్రదించారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ 1,50,000 మంజూరు చేయించారు. ఈ మేరకు సదవలి కుటుంబ సభ్యులకు గురువారం ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సదవలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 16వ రోజుకు చేరుకున్న గడపగడపకు పాదయాత్ర



**కాటారం, ఆగస్టు 17, మనం న్యూస్ :** కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి, మల్లారం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి చేపట్టిన గడప గడపకు పాదయాత్ర కార్యక్రమం గురువారం 16 వ రోజుకు చేరుకుంది. చల్ల నారాయణరెడ్డి గ్రామంలోని ప్రతి వాడకు, ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అందజేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. తెలంగాణలో మరొక మారు కేసీఆర్ సర్కార్ ను ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## విద్యుత్తుశాఖ నిర్లక్ష్యం ప్రైవేట్ ఉద్యోగికి తీవ్రగాయాలు



**పర్వతగిరి, ఆగస్టు 17, మనం న్యూస్ :** విద్యుత్తు శాఖ, విద్యుత్ శాఖ ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా మండల ప్రైవేట్ లైన్‌మెన్ గా పనిచేస్తున్న జిల్లా యాకయ్య పాలిట శాపంగా మారింది. వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలో కరెంటు లైన్ మెన్, జూనియర్ లైన్‌మెన్ విధుల నిర్వాకం వల్ల జిల్లా యాకయ్య అనే ప్రైవేటు వ్యక్తికి కరెంట్ షాక్ కొట్టి తీవ్ర గాయాలయ్యాయి. ఎల్‌సి ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడంతో తనకు షాక్ కొట్టి తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు ఆరోపించాడు. సిబ్బంది ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తుల చేత కరెంటు మరమ్మత్తు పనులు నిర్వహించడం వలన తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కరెంటు సిబ్బంది చేత పనులు నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, బాధితుడు యాకయ్యకు ప్రభుత్వం న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నేషనల్ బిల్డింగ్ కోడ్ 2005 పై వినియోగదారుల చైతన్యం తప్పనిసరి

### డాక్టర్ పల్లెపాడు దామోదర్




**గాంధీనగర్, ఆగస్టు 17, మనం న్యూస్ :** హైదరాబాద్ గాంధీనగర్ లోని వినియోగదారుల మండలి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి డా పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ తెలంగాణా " రాష్ట్రంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ 2005 పై వినియోగదారుల చైతన్యం తప్పనిసరి" అని ఆయన అన్నారు. రాష్ట్ర రాజధానిలో రోజు రోజుకు పెరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో వినియోగదారులు భవన నిర్మాణాలలో నాణ్యతా పరంగా మోసపోతున్న క్రమంలో, వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అమలులో ఉన్న 1) నేషనల్ బిల్డింగ్ కోడ్ 2005, 2) బిల్డింగ్ రూల్స్ 2012, 3) రేరా చట్టం 2016, 4) తెలంగాణా మునిసిపల్ చట్టం 2019, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019 లపై చైతన్య కార్యక్రమాలు అవసరమని డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. తెలంగాణా తోపాటు ఆరు రాష్ట్రాల్లో వినియోగదారుల సంఘాలు ఇప్పటికే చైతన్య కార్యక్రమాలు ముమ్మరం చేసాయని, సంబంధిత అధికారులు కూడా సహకరించాలని కోరారు. సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ మాట్లాడుతూ హైదరాబాద్ తోపాటు వరంగల్ కార్పొరేషన్ పరిధిలో అపార్ట్మెంట్ లకు రేరా అనుమతులు లేవని అన్నారు. క్యాట్కో ప్రధాన కార్యదర్శి శంకర్ లాల్ చౌరాసియా మాట్లాడుతూ కేంద్ర రేరా చట్టం రాష్ట్రంలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రముఖ న్యాయవాది వలుపదాసు రాజు, క్యాట్కో కోశాధికారి కాసు విశ్వేధర్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలువేరు ప్రవీణ్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి రియల్ ఎస్టేట్ రంగంలో మోసపోతున్న వినియోగదారుల హక్కుల పరిరక్షణ కొరకు పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు.

# 19న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

### జేఏసి మండల అధ్యక్షులు కూర సురేందర్ పిలుపు



**టేకుమట్ల, ఆగస్టు 17, మనం న్యూస్ :** బీఆర్ఎస్ ప్రభుత్వము 2018 లో హామీ ఇచ్చిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ను ఐదువేల కోట్లతో సత్వరమే ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో ఈ నెల 19వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సుమారు పదివేల మంది రెడ్డి కులస్థుల చే నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని రెడ్డి జేఏసి రాష్ట్ర కార్యదర్శి కామిడి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు కూర సురేందర్ రెడ్డి, రాష్ట్ర కో ఆర్డినేటర్ పింగిలి నారాయణ రెడ్డి అన్నారు. స్థానికంగా వారు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తి జాప్యం చేస్తున్నదని ఎన్నికలలోపు ప్రకటించాలని, ప్రభుత్వ మేనిఫెస్టోలో పెట్టిన రెడ్డి కార్పొరేషన్ గురించి గత నాలుగు సంవత్సరాలుగా వివిధ దశలలో ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.5000 కోట్ల తో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 19 న జరిగే ధర్నాకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెడ్డి కులస్తులు, టేకుమట్ల మండలంలోని రెడ్లు కుటుంబ సమేతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి



**నల్లబెల్లి, ఆగస్టు 17, మనం న్యూస్ :** నల్లబెల్లి మండల కేంద్రంలోని నందిగామ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు యువజన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్ పాల్గొని గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు వివరించటం జరిగింది. ఇందులో భాగంగా రాన్నున్న ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అభ్యర్థించటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేదకు వారి సొంత స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు, ఏకకాలంలో రెండు లక్షల రైతు ఋణమాఫీ, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి లేదా 10 లక్షలు వడ్డీ లేని ఋణాలు, 18 సం,,లు నిండిన యువకులకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీ, ఉపాధి కూలీలకు సం,,కి అదనంగా 12 వేలు ఆర్థిక సహాయం, 500రూ,,లకే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ వరంగల్ రైతు డిక్లరేషన్ మరియు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కరపత్రాలను పంపిణీ చేయటం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కానీ ఈ దగులు బాజీ రైతు రుణమాఫీ అని నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదు కానీ నీళ్లు, నిధులు, నియామకాలు, అనే నినాదంతో గద్దెనెక్కిన ఈ తెలంగాణ ద్రోహి తన కుటుంబంలోనే నియామకాలు చేసుకొని నీళ్ల పేరుతో ప్రాజెక్టులు కట్టి నిధులు దోసుకున్న కేసిఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన 2023లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వామే అని, మరియు తెలంగాణ ప్రజలు కెసిఆర్ మాటలు నమ్మి రెండు సార్లు అధికారం కట్టబెట్టిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారు అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య బౌసింగ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నలగొండ సుధాకర్, మాజీ సర్పంచ్ జంగిలి శంకరయ్య, మండల బీసీ సెల్ సహాయ కార్యదర్శి వైనాల పవన్, గంజుల పాటి శ్రీనివాస్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మర్రి నాగరాజు, అడ్డ సంజీవ, వార్డు సభ్యులు చిట్యాల సురేష్, యూత్ నాయకులు మూడు స్వామి, భూక్య మధు, వైనాల శంకరయ్య, జూకిరే, నవీన్, పోరిక విజయ్, భూక్య సునీల్, పోరిక రాజేందర్, గడ్డ హరీష్, బర్రి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా.. ముఖ్యమంత్రి మమ్ములను కరుణించండి హోంగార్డుల మొర..



**కాజీపేట, ఆగస్టు 17, మనం న్యూస్ :** రాష్ట్ర హోంగార్డులను పర్మినెంట్ చేయుటకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఒప్పించాలని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి హోంగార్డులు వినతి పత్రం సమర్పించారు రాష్ట్రంలోని 16 వేల హోంగార్డులను పర్మినెంట్ చేస్తే వారి కుటుంబాలు లబ్ధి పొందుతాయని, పంచాయతీ కార్యదర్శులను, వీఆర్ఏ లను, ఆర్టీసీ వారిని పర్మినెంట్ చేసిన విధంగా మమ్ములను కూడా పర్మినెంట్ చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఉద్యమ నిర్మాత, తెలంగాణ జాతిపిత ముఖ్యమంత్రికి తమ విజ్ఞాపనను అందించి తాము సహకరించాలని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని వారు కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా హోంగార్డుగా చేస్తున్న మమ్ములను ముఖ్యమంత్రి తీసుకునే నిర్ణయంపై తమ కుటుంబాలు ఆధారపడ్డాయని వారు ఆవేదనతో తెలిపారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ చాలెంజ్-20

### -25 కేజీల బియ్యం, పండ్లు, బిస్కెట్లు పంపిణీ



**వరంగల్ పోచమ్మమైదాన్, ఆగస్టు 17, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన సాయి కిరణ్ సౌమ్య దంపతుల కుమారుడు గౌతమ్ పుట్టినరోజు సందర్భంగా సాయి కిరణ్ సౌమ్య దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో ఉన్న చిన్నారులకు రైస్ బ్యాగ్ చాలెంజ్-20 భాగంగా 25 కేజీల బియ్యం, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, భావన, జ్యోతి, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, బిటుకూరి యాకయ్య, సృజన, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, ఊరటి రవికుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.



## ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి

**-తెలంగాణ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బత్తిని సుదర్శన్ గౌడ్**



**వరంగల్, ఆగస్టు 17, మనం న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మసిస్ట్ ల పాత్ర చాలా కీలకమైనదని, ప్రపంచం లో ఫార్మసిస్ట్ లకు మంచి గుర్తింపు ఉందని, కానీ మన తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసిస్ట్ లకు సరియైన గౌరవం దక్కడం లేదని, సరియైన వేతనాలు కూడ ఇవ్వడం లేదని, కరోనా మహమ్మారి సోకి ప్రపంచం లోని కోట్లాది మంది ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్న సమయంలో వారి ప్రాణాలను కాపాడుటకు వ్యాక్సిన్స్ తయారు చేసిన ఘనత ఫార్మసిస్టు లదే నని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బత్తిని సుదర్శన్ గౌడ్ తెలిపారు. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖలో పల్లె దవాఖానాలు, బస్తీ దవఖానాలో ఫార్మసిస్ట్ లు లేకుండానే అవగాహన లేని వ్యక్తులతో మందులు పంపిణీ చేస్తున్నారని, ఫార్మసీ చట్టం 1948, సెక్షన్ 48 ప్రకారం చట్ట విరుద్ధమని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ ల అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందకట్ల శరత్ బాబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్య దర్శి మోదుంపల్లి అవినాష్ తెలిపారు. ఫార్మసిస్ట్ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెల్త్ మినిస్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

1. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఫార్మసిస్టులను (యుపిహెచ్‌సి, ఆర్‌బిఎస్‌కే, 104, ఆయుష్) వెంటనే రెగ్యులర్ చేయాలి.
2. సుప్రీం కోర్ట్ ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.
3. ఫార్మసిస్టుల ను ఫార్మసీ ఆఫీసర్ గా మార్చాలి.
4. ప్రతి ఫార్మసిస్టుకు అతని సర్వీసులో కనీసం నాలుగు రకాల ప్రమోషన్లు ఇవ్వాలి.
5. నూతనంగా ఏర్పాటు చేసిన 23 జిల్లాల్లోని డిఎంహెచ్ఓ కార్యాలయాల్లోని ఫార్మసీ స్టోర్స్ ల లో ఫార్మసీ సూపర్వైజర్ పోస్టులను నియమించాలి.
6. ఇన్ సర్వీస్ ఫార్మసీస్టులకు డ్రగ్ ఇన్స్పెక్టర్, డ్రగ్ అనలిస్టు పోస్టుల భర్తీ లో 30 శాతం కోటా ఇవ్వాలి.
8. డిఎం అండ్ హెచ్ఓ, డిఐఓ, డిఎంఓ, జెడ్ఎంఓ, జిల్లా టీబి హాస్పిటల్ లలో ఫార్మసిస్టులను నియమించాలి.

పై సమస్యలన్నింటినీ సానుకూలంగా పరిశీలించి ఫార్మసిస్టులకు న్యాయం చేయాలని సవినయంగా విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బిజెపి పార్టీ కార్యకర్తలు

**- గులాబీ కండువాను కప్పి బిఆర్ఎస్ కుటుంబంలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట, ఆగస్టు 17, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది అందుకే అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు ఈ నమ్మకంతోనే గురువారం నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 6 వ వార్డు సభ్యులు రాధారపు బుజ్జన్న, ఎస్సి కాలనీ కుల పెద్దమనిషి ఎడెల్లి యాదగిరి, వినయ్, సురేష్, అఖిల్, శేఖర్ సూరయ్య, ఏకాంబరం, రాములు, మనోజ్, అరవింద్, ప్రకాష్, మారపాక రమేష్, మహమ్మద్ సలీం లతో పాటు పలువురు కార్యకర్తల కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఆర్ఎస్ఎస్ గ్రామ కన్వీనర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, క్లస్టర్ భాద్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**బిజెపి మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి**



**రేగొండ, ఆగస్టు 17, మనం న్యూస్ :** రేగొండ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల పైన అవలంబిస్తున్న విధానాల పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రెవెన్యూ కార్యాలయంలో ధర్నా చేయడం జరిగింది ధర్నా అనంతరం రెవెన్యూ కార్యాలయంలో మెమోరాండం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా దాసరి తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసి నిరుద్యోగ భృతి పేరా ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను మోసం చేశారని డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి నమ్మించి నట్టేట ముంచాడని భారీ వర్షాల వలన చెరువులు తెగి ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన ప్రజలను పరామర్శిం చడానికి కూడా రాలేదని పంట నష్టపోయిన రైతులకు 25 వేల రూపాయలను వెంటనే అందించాలని కౌలు రైతులకు రైతు బీమా అందించాలని ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేయాలని కొత్త రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని రెండు లక్షలు రుణమాఫీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో లింగంపల్లి ప్రసాద్ రావు పోలుసాని తిరుపతిరావు సుదాటి వేణు రావు వెతుకుపల్లి బుచ్చిరెడ్డి గన్ రెడ్డి లింగారెడ్డి అయిలి దేవేందర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు జిల్లా నాయకుడు గుండెకారి గణేష్ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు కురాకుల మల్లయ్య కౌడగాని రాకేష్. నరహరి. చావటి సంతోష్ దాసరి అనిల్ ఎస్సీ మోర్చా నాయకులు చంద్రమౌళి. చల్ల విక్రమ్ వాకిటి ముత్యం బండి సంపత్. బీజేవైఎం మండల నాయకుడు వరప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.